స్కెచ్ :

# "చిరుద్యోగి ఆత్మకథ"

— బి. యస్. లక్ష్మి

నేనాండి, విద్యార్థినండి. ఎందుకు చదువుతున్నాంనటారా. విజ్ఞానం కోసం మాత్రం కాదండి, మరెందుకంటారా, ఏదో ఈ చదువుని ఇలా గట్టెక్కించి మంచి ఉద్యోగంలోచేరి నాలుగురాళ్ళు సంపాదించుదామని అరె; ఎందుకండీ అలానవ్వుతారు. నామాటలు అంత నవ్వు పుట్టించేవిగా ఉన్నాయా ? ఉద్యోగం అంత తేలికగా దొరకదంటారా, ఎందుకు దొరకదులెండి ఇంత పెద్ద దేశంలో ఉద్యోగాలే కరువయినాయా ! నేను పాసవగానే ఒక బ్రహ్మాండమయిన మంచి ఉద్యోగం దొరుకుతుంది చూడండి. ఏమిటి డప్పాలు పలుకుతున్నానని అం టా రా. చూస్తూఉండండి.

ఏమిటది దూరంగా ఏదో వెలుగు కనిపిస్తోంది. ఏమిటిఆవెలుగు పేరే ఉద్యోగమా, అదంతదూరాన్న ఉందేమిటీ ? దానికి నాకు మధ్య ఉన్నదారి అంతా అంధకారంగా ఉంది, అయినా వెళ్ళడానికి ప్రయత్నిస్తాను

ఎంతనడిచినా ఈదూరం తరగదే? దాన్ని చేరుకునే సరికి నేను ముసలివాడినయి పోతానేమో ? అందులోను ఈ దారంతా ముళ్ళకంపలతో నిండివుంది, అడుగుతీసి అడుగు వేయడమే కష్టం అయిపోతుందే ; ఈ చీకట్లో దారి ఏమి కనపడటంలేదు. అరె, ఏమిటీ అగాధం ; కొంచెముంటే దీనిలో పడి నామరూపాలు లేకుండా పోయేవాడినేమో, ఏమిటీ దీని పేరు ఉత్తరాయణమా ? అంతే రికమండేషనా ? దీనిని దాటటం చాలా కష్టంలాగుందే. అయినా ప్రయత్నించి చూస్తాను.

అమ్మయ్య ఎలాగో కష్టపడి ఈ అగాధాన్ని దాటేశాను ఇంక కష్టం లేకుండా గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. ఫర్వాలేదు ముళ్ళుకూడా తక్కువగా ఉన్నాయి. అరె ఏమిటీ ఉన్నట్లుండి వెలుగు మాయమయిపోయింది. ఇప్పటి దాకా నేను పడ్డ శ్రమ వృధా ఏనా ఏమిటీ ఈ కొండ ఇక్కడికెలా వచ్చింది, దీని మూలంగానే ఆ వెలుగు కనపడలేదు గామోసు. ఎంత ఎత్తుగా ఉందో, దీనిని నేను దాటగలనా ? ఏమిటి దీని పేరు దక్షిణాయణమా ? అంటేలంచమేగా. ఏమిటీ లంచమన కూడదా ; మరేమనాలి ? ఓహో తెల్సిందే బహుమతి అనాలి ; అంతేగా ;

అమ్మయ్య కష్టపడి ఈ కొండదాటేశాను. పర్వాలేదు, వెలుగు ఈ సారి చాలా దగ్గరగా కనబడుతుంది. దారికూడా ఇందాకటిమీద మెరుగు.

అమ్మయ్య ఇంక ఏ కష్టం లేకుండా వచ్చేశాను. ఏమిటి ఈ దీపం ఇంతచిన్నదిగాఉంది, దీనిపేరు గుమస్తా ఉద్యోగమా ; కానీ నేను చదివింది ఇంతా పెద చదువు కదా ; ఏమిటీ నేను ఎంతో అదృష్టం చేసుకొంటేనే ఇది వచ్చిందంటారా ; దీనితో తృప్తిపడమంటారా! అబ్బెబ్బె నేను కోదుకొందియుంకాదే. ఇంకోటి దొరికెంతవరకూ దీనితో తృప్తిపడమంటారా ; నాకది చేతకాదే ; ఏమిటీ దీనిముందు ఇంకా పెద్ద లోయలు, కొండలు ఉన్నాయంటారా ? సరే ఏమిచేస్తాం. దీనితోనే తృప్తిపడతాను.



---

తనంలో పిల్లలపై ఇంతటి సినిమా ఆకర్షణ లేదనిపిస్తుంది. అప్పుడేదో పెద్దవాళ్ళు సినిమాకి తీసికెళ్తె వెళ్ళేవారం. అయినా వాటిని చూసి నేర్చుకోదగ్గ సంఘటనలు పెద్దగా ఉండేవికావు. కాని నేటి సినిమాలు అలా కాదు. ఇప్పుడు వచ్చే సినిమాలు పెద్దల కన్న పిల్లల్నే ఎక్కువగా ఆకర్షిస్తున్నాయనడంలో సందేహంలేదు. బయట ప్రపంచంలో పిల్లలు చూసి నేర్చుకోదగ్గది సినిమా సాధన యొక్కటే. ఎక్కువ అందుబాటులో ఉంది. భావి భారత పౌరులు కావలసిన పిల్లలకు విజ్ఞాన దాయకమైన, నీతి దాయకమైన చిత్రాలు అవసరమని నా అభిప్రాయం.

★

జాతీయ అంతర్జాతీయ రాజకీయ అవగాహనకు....

వారం వారం

"ఆంధ్రవాణి"

చదవండి